# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 18 అక్టోబర్ 2024

Digital Edition


## సూపర్ సిక్స్ లు గాలికే

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు పథకాల పేరుతో మభ్యపెట్టి.. అధికారం చేపట్టాక ఆ హామీలను అమలు చేయడం లేదన్నారు. గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన వైఎస్ షర్మిల.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.నిన్నటి క్యాబినెట్ మీటింగ్లో సూపర్ సిక్స్లో ఒక్క సిక్స్ గురించి అయినా చర్చిస్తారు. ఒక్కటైనా అమలు చేస్తారని అనుకున్నాం. మహిళలకు శుభవార్త చెప్తారని అనుకున్నాం. ఉచిత సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఈ రెండూ లో బడ్జెట్ స్కీమ్లు. వీటిని అమలు చేస్తారని భావించాం. కానీ, ఎక్కడా వాటిని ప్రస్తావించలేదు. బాబు సూపర్ సిక్సు గాలికి కొట్టుకు పోయాయి. కొత్తగా సిక్స్ పాలసీలు వచ్చాయి. కొత్త పరిశ్రమలు వస్తే మంచిదే. పెట్టుబడులు రావాలి. ఉద్యోగాలు రావాలి. రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తామన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జాబ్ ఫస్ట్ అనేది తమ నినాదం అని సీఎం చంద్రబాబు చెప్పారు.' అని షర్మిల గుర్తు చేశారు.తీసుకువస్తామన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జాబ్ ఫస్ట్ అనేది తమ నినాదం అని సీఎం చంద్రబాబు చెప్పారు.' అని షర్మిల గుర్తు చేశా'మాటలన్నీ బాగానే చెప్పారు. కానీ, ఇక్కడే బిలియన్ డాలర్ల ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇవన్నీ అమలు చేసే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? 2014లో పెద్ద పెద్ద పథకాలు అన్నారు. అమరావతిని సింగపూర్ అన్నారు. 3%ణ% గ్రాఫిక్స్ చూపించారు. అప్పుడు చెప్పిన వాటికి, ఇప్పుడు చెప్పిన వాటికి తేడా లేదు. పాత సినిమాకి కొత్త టైటిల్ పెట్టారు. చంద్రబాబు చెప్తుంటే ఈ కథ ఎక్కడో విన్నట్లుంది అనిపించింది. పాత గిఫ్ట్ కొత్త బాక్స్లో ఇస్తున్నారు. ఇవి అమలు అవుతాయా లేదా అనే అనుమానాలు ఉన్నాయి.' అని సందేహం వ్యక్తం చేశారామె.



## డిపోల్లో ఈవీ చార్జింగ్ పాయింట్లు

### సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సులు

ప్రజా గొంతుక డెస్క్ పర్యావరణానికి మేలు చేయడంతోపాటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునేందుకు ఆర్టీసీ గ్రేటర్ పరిధిలో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చేందుకు సన్నద్ధమవుతోంది. రాబోయే రెండేళ్లలో 2,400 ఎలక్ట్రిక్ బస్సులను రోడ్లపై ప్రవేశపెట్టేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందుకోసం రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) పరిధిలో ఒక్కో డిపోను రూ. 100 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా 10 ఎలక్ట్రిక్ బస్డిపోలను ఏర్పాటు చేయనుంది. కోకాపేట, ఐటీ ఎలక్ట్రిక్ బస్ డిపోల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలంటూ ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది.గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ మొత్తం 2,800 బస్సులు నడుపుతుండగా వాటిలో 40 కలిపి 115 ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయి. 2024 డిసెంబర్ నాటికి 500, 2025లో 1900 ఎలక్ట్రిక్ బస్సులు అవుటర్ లోపల అందుబాటులోకి తెచ్చే యత్నాలు చేస్తోంది. డీజిల్ బస్సులను క్రమంగా తగ్గిస్తూ వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తేవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. నూతన ఎలక్ట్రిక్ బస్‌ఈపోల ఏర్పాటు కోసం పలు ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులతో ఆర్టీసీ ఉన్నతాధికారులు సంప్రదింపులు జరిపారు.నగరం నుంచి రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ అందుబాటులోకి తెస్తోంది. ఇటీవలే జేబీఎస్ నుంచి కరీంనగర్కు 35 బస్సులను ప్రారంభించగా, ఇదే తరహాలో ప్రతి జిల్లాకు నగరం నుంచి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీబస్సులను తిప్పనున్న నేపథ్యంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు డిమాండ్ నెలకొననుంది. ఒక్కో ఎలక్ట్రిక్ బస్డిపోలో 80-100 బస్సులకు ఒకేసారి చార్జింగ్ పెట్టేలా చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్లో ఇప్పటికే కంటోన్మెంట్, మియాపూర్, హెచ్సీయూ, ముషీరాబాద్, హయత్నగర్ డిపోల్లో ఈవీ చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు.

## మూసీ నదికి పునరుజ్జీవం

### దుర్భర పరిస్థితుల్లో ఉన్నవారికి మెరుగైన జీవితం

ప్రజా గొంతుక డెస్క్ మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు..మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్తు నిర్దేశించే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు.విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు సీఎం. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు.విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకి వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.



## బాధితులకు అండగా హైడ్రా

ప్రజా గొంతుక డెస్క్ అక్రమణ బాధితులకు అండగా ఉండాలని హైడ్రా చీఫ్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. బిల్డర్ల మాయ మాటలతో ఇండ్లు కొని చాలామంది మోసపోయినట్టు గుర్తించారు. అలాంటి ఇండ్ల కూల్చివేతలతో పూర్తిగా నష్టపోయిన నిర్వాశితులకు నష్టపరిహారం అందించే దిశగా ఆయన చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల వివాదాస్పదమైన పటేల్గూడ నిర్మాణాల కూల్చివేతకు సంబంధించి సోషల్మీడియాలో ఓ వ్యక్తి లేవనెత్తిన అంశంపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ట్విట్టర్లో ఓ వ్యక్తి హైడ్రాను ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టాడు.. దీనిపై హైడ్రా చీఫ్ రంగనాథ్ స్పందించారు. స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు.పంచాయితీ సెక్రటీని తొలగించాం.. 'పటేల్గూడ సర్వే నెం.12లో నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన పంచాయతీ సెక్రటరీ చాలా రోజుల క్రితమే సస్పెండ్ అయ్యారు. ఇలాంటి మోసాలు చేసిన బిల్డర్లను అరెస్టు చేయడంతో పాటు ప్రాసిక్యూట్ చేయాలి. అతడి ఆస్తులను ఎటాచ్ చేయాల్సిందే. ఇలాంటి బిల్డర్ల చేతిలో మోసపోయిన సామాన్యులు ఎవరైనా స్థానిక పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేస్తే వారికి హైడ్రా అండర్గా ఉంటుంది. అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తుంది' అని ప్రకటించారు.జలవనరులను ఆక్రమించింది బిల్డర్లే %ౡ% రాజధానిలోని జలవనరుల్ని ఆక్రమించిన వారిలో బిల్డర్లేఅత్యధికంగా ఉన్నట్లు హైడ్రా అధికారులు అనుమానిస్తున్నారు.



## ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక డెస్క్ ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ హాజరైన మోదీ, అమిత్, చంద్రబాబు జేపీ నడ్డా, గడ్కరి, రాజ్ నాథ్ సింగ్ చండిగఢ్ హర్యానా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. భారతీయ జనతా పార్టీ వరుసగా మూడోసారి రాష్ట్రంలో అధికారం చేపట్టింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి బీసీ నేత నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేశారు. సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. సైనీతో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు.పంచకులలోని సెక్టార్ 5లో గల దసరా గ్రౌండ్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, మనోహర్ లాల్ ఖట్టర్, నితిన్ గడ్కరీ, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ షిండే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, కీలక నేతలు హాజరయ్యారు.



## మళ్లీ మనమే అధికారంలోకి...

ప్రజా గొంతుక డెస్క్ జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని.. మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కీలక సూచనలు చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో సమావేశమైన ఆయన పలు అంశాలపై చర్చించారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని, పార్టీ నేతలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని కమిటీలు పూర్తి స్థాయిలో పని చేయాలని సూచించారు. ఇంట్లో కూర్చుంటే ఏమీ రాదని, సమస్యలపై పోరాటాలు చేయాలని చెప్పారు. అన్యాయాలపై ధర్నాలు, నిరసనలు తెలిపాలని బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. అలా చేస్తేనే ప్రజల్లో ఉధృతమైన స్పందన వస్తుందన్నారు. కష్టపడిన వారికి పార్టీలో అవకాశాలు లభిస్తాయని జగన్ పేర్కొన్నారు.

నియోజకవర్గాల వారీగా త్వరలో సమీక్షలు నిర్వహిస్తామని, ఇంచార్జుల పని తీరు మెరుగుపర్చుకోవాలని, చురుగ్గా పని చేసిన వాళ్లకు రేటింగ్స్ ఇస్తామని పార్టీ నేతలకు జగని సూచించారు. పూర్తి స్థాయిలో కార్యవర్గాలను ఇ ఏర్పాటు చేయాలని నేతలకు పిలుపునిచ్చార త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మంగళగిరి, రేపల్లె నియోజకవర్గాలకు కొత్త ఇంచార్జులను నియమించామని, త్వరలో మరికొన్ని నియోజకవర్గాలకు ఉంటాయని పేర్కొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రమణయ్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అక్టోబర్:17 హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



రామాయణ మహాకావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి

ప్రజా గొంతు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆయన చిత్ర పటానికి నివాళి ఘటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహ రెడ్డి,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్,బండమీద మల్లేష్, కొయ్యడ సైదులు, కామిషెట్టి భాస్కర్, నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆదికవి వాల్మీకి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



రామాయణ ఇతిహాసాన్ని జగతికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి ని పురస్కరించుకుని సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించిన సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు . ఈ సందర్భంగా గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ, మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శాలు, ధర్మం పట్ల అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమైన శ్రీరాముడి జీవితాన్ని రామాయణంగా మనకు అందించిన మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఎంతో ధన్యమైనదని, అలాంటి మహనీయుడి జయంతిని జరుపుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ హలీం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్డు నందు ఆదివాసి ముద్దుబిడ్డ పోరాట సమరయోధుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా బయ్యారం క్రాస్ రోడ్ నందు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఆదివాసి జెండాను ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఆదివాసి సంఘాల నాయకులకు ఆదివాసి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.కోరం భీమ్ ఆశయాలను సమాజం కొరకు పోరాటం చేసి ప్రాణాలు అర్పించినటువంటి పోరాట వీరుడు ఆదివాసి బిడ్డ కొమరం భీమ్ యొక్క ఆశయాలు జల్ జమీన్ జంగల్ అనే నినాదం ఏదైతే ఉందో దాన్ని నినాదంగా తీసుకొని భవిష్యత్తులో ఆదివాసులు అంతా కూడా ఐక్యమత్యంతో భవిష్యత్తు కొరకు ముందుకు సాగాలని తెలియజేసి ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ కొమరం భీమ్ కి నివాళులర్పించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రని ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



చేగుంట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 17:

మెదక్ జిల్లా.చేగుంట మండలం, చందాయిపేట గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అలాగే గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి హనుమాన్ దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొని దేవుని దర్శించుకొని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నారాయణ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి,స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్ మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి,రణం శ్రీనివాస్ మాజీ సర్పంచ్లు కొటారి అశోక్,కుమ్మరి శ్రీనివాస్, మోహన్, హళావతి శ్రీనివాస్, నాయకులు డిష్ రాజు,ఆలం శ్రీకాంత్,సోషల్ మీడియా యాదగిరి,నాగరాజు, స్వామి గౌడ్,సురేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పీపల్ పహాడ్ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలములోని పీపల్ పహాడ్ గ్రామములో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో గురువారం రోజున గ్రామంలోని వాటర్ ట్యాంకుల చుట్టుపక్కల పరిసరాలను గ్రామపంచాయతీ సిబ్బంది చెట్లను చెత్తాచెదారాన్ని శుభ్రం చేయడం జరిగింది. సామాజిక కార్యకర్త జిన్నమోని బుగ్గ రాములు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రత చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ ఎర్ర దానయ్య ,వాటర్ మెన్లు మాద బిక్షం మాద ఆంజనేయులు, సిబ్బంది కత్తుల గంగమ్మ ఎర్ర పెంటమ్మ ఎర్ర సర్వమ్మ మాధ శోభ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మెన్ ని సన్మానించిన జానయ్య

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



నిడమనూరు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అంకతి సత్యనారాయణ ని రజక చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఐతరాజు జానయ్య సన్మానించారుఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ ఒక బీసీ నాయకుడు %గ్రాజ% గా, మార్కెట్ కమిటీ చైర్మెన్ గా ఎన్నిక కావడం శుభసూచికం అన్నారు. మునుముందు ఇంకా ఎన్నో పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు

## పురపాలక సంఘం కార్యాలయంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి



(ప్రజా గొంతుక న్యూస్)నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి: అక్టోబర్17:హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పురపాలక సంఘం హాలియా కార్యాలయ సమావేశం మందిరం నందు శ్రీ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించిన మున్సిపల్ కమిషనర్ యం. రామదుర్గారెడ్డి.ఇట్టి కార్యక్రమంలో. మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## హెూంవర్క్ చేయలేదని చితకబాదిన ఉపాధ్యాయుడు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం దసరా సెలవుల్లో ఇచ్చిన హెూంవర్క్ అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థిపై ఓ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు విచక్షణా రహితంగా దాడి చేసి చితక బాదాడు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలో గణేష్ టెంపుల్ ఏరియాకి చెందిన పదేళ్ల బాలుడు ఆరవ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులకు వెళ్లే సమయంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు హెూం వర్క్ పూర్తి చేయాలని విద్యార్థులకు తెలిపాడు.సెలవుల అనంతరం మంగళవారం విద్యార్థులు పాఠశాలకు తిరిగి రాగా హెూంవర్క్ అసంపూర్తిగా ఉండటంతో ఉపాధ్యాయుడు కోపంతో విచక్షణా రహితంగా చితకబాదాడు. ఇంటికి వెళ్లిన ఒంటిపై వాతలు చూసిన తల్లిదండ్రులు బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని నిలదీశారు.సీసీ పుటేజీ పరిశీలించి అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు ఉపాధ్యాయుడు ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## ప్రభుత్వ వైఫల్యమే రోడ్డు ప్రమాదానికి కారణం.


ఆరోపించిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 17:



ప్రభుత్వ వైఫల్యం వల్లే రోడ్డు ప్రమాదం జరిగి ఏడుగురు మృతి చెందారని మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్ ఆరోపించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం, ఉసిరిక పల్లి గ్రామ శివారులో బుధవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. రోడ్డు విస్తరణ మరమ్మత్తులలో ఏలాంటి హెచ్చరిక బోర్డులు, ప్రమాద సూచికలు లేకపోవడం వలన అతివేగంగా వచ్చిన కారు డివైడర్ను ఢీ కొట్టి ప్రమాదానికి గురైందన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే ఎక్స్ గ్రేషియా అందించాలని చంద్రగౌడ్ డిమాండ్ చేశారు.

## అధిక సంఖ్యలో సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు.




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్వర్యంలో పట్టణములోనీ పలు పోలింగ్ బూత్ అధ్యక్షులు సభ్యత్వ నమోదు చేసిన పత్రాలను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్, అసెంబ్లీ సభ్యత్వ నమోదు ప్రముఖ్ పాల్సాని సంపత్ రావుకు బిజెపి పెద్దపల్లి జిల్లా ఆఫీస్ లో అందివ్వడం జరిగింది. సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పలు పోలింగ్ బూత్ లలో వందకు పైగా జరిగిన బిజెపి సభ్యత్వాల లిస్ట్ ను అందించి 17పోలింగ్ బూత్ లలో అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిజెపి సభ్యత్వం నంబర్ 8800002024 తో సభ్యత్వం నమోదు చేసుకోవడం జరిగింది. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ తరుపున కార్యకర్తలు పోటీ చేసి అధిక సంఖ్యలో విజయం సాధించడంతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ రావు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చిట్టవేణి సదయ్య, పోలింగ్ బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చేయండి... కానీ

# పేదవారినందరిని బీసీలు గా గుర్తించండి

నా ఫౌండేషన్ గోగులపాటి కృష్ణమోహన్
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కులగనున చేపట్టడం హర్షనీయమని నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రధాన కార్యదర్శి కి ఇతర కెంద్ర, రాష్ట్ర మంత్రులను ట్యాగ్ చేస్తూ కొన్ని సూచనలు చేశారు. 75 సంవత్సరాల క్రితం రాజ్యాంగం రూపొందించబడిందని, అప్పటి పరిస్థితుల ఆధారంగా ఆర్థికంగా మరియు విద్యాపరంగా సగటున ముందున్న కొన్ని కులాలను ఫార్వర్డ్ క్యాస్ట్ గా ఆర్థికంగా విద్యాపరంగా వెనుకబడిన కులాలను బ్యాక్ వర్డ్ క్యాస్ట్ (వెనుకబడిన తరగతులు) గా అస్పృశ్యత అంటరాని తనంతో అభివృద్ధికి నోచుకోని కులాలను ఎస్సీలుగా కొండకోనలలో అడవులలో జీవిస్తున్న ఆటవికులను గిరి జనులను ముఖ్యంగా సంచార జాతుల వారిని షెడ్యూలు తెగలుగా నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు... వృత్తుల ఆధారంగా ఏర్పడ్డ కులాలు ప్రస్తుతం వృత్తులతో సంబంధం లేకుండా జీవితాలు గడుపుతున్నారని, నగరంలో నివసిస్తున్న నేటి తరానికి వారి కులమేంటో ఆ కులానికి వృత్తేంటో కూడా తెలియని పరిస్థితి ఉందనీ ఇక కులవృత్తుల మీద ఆధారపడి బ్రతుకుతున్న వారికి కార్పోరేట్ కల్చర్ వలన కులాల కతీతంగా వివిధ రకాల వృత్తులలో రాణిస్తున్నారని తెలిపారు. అయితే ప్రస్తుతం కులాలు రాజకీయ అవసరాలకు వివాహాది శుభకార్యాలకు తప్ప మరెందుకు ఉపయోగ పడటం లేదన్నది జగమెరిగిన సత్యమనీ కాబట్టి ఏదైతే రాజ్యాంగంలో సూచించిన ప్రకారం పేదవాడికి న్యాయం జరిగేలా... కులగణనలో భాగంగా కులమతాల కతీతంగా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఎఫ్.సి.లు, బీసీలు గా గుర్తించి ప్రభుత్వ ఫలాలు పేదవారికి అందేలా చర్యలు తీసుకోవాలని గోగులపాటి కృష్ణమోహన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కులాలను తొలగించలేమని కానీ ఈ విధంగా చేస్తే కులాల మధ్య అసమానతలను మాత్రం తొలగించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకున్న మీకోసం మేమున్నాంటీం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం



చర్ల మండలం -విజయకాలనీ కి చెందిన వికలాంగుడైన షేక్ రఫీ (40) ( తండ్రి బాజీ ) (మహ్మద్ కమ్రుద్దీన్ రెండవ అల్లుడు) కి ఇద్దరు ఆడపిల్లలు,కర్ర సాయం ఉంటేగాని నడవలేని పరిస్థితిల్లో కూడా,కష్టపడి ఆటో నడుపుకుంటూ తన పిల్లలను చదివించుకుంటూ, కుటుంబాన్ని పోషించుకుంటూన్న తరుణంలో,ఆటో యాక్సిడెంట్ కు గురి కావడంతో ఉన్న ఆసరా పోయి 2 నెలలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఆటో రిపేరుకు డబ్బులు లేక తిండికి కూడా నోచుకోని పరిస్థితి.ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి మీకోసం మేమున్నాం టీం తరపున ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 16,500/- (అక్షరాల పదహారు వేల ఐదు వందల రూపాయలు) ను సంస్థ కార్యవర్గ సభ్యులు దొడ్డి తాతారావు మాష్టారు చేతుల మీదుగా.చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ,ఈరోజు అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం అనీ, ప్రతీ ఒక్కరూ కూడా తమ బాధ్యతగా ముందుకొచ్చి పేదవాడిని ఆదుకొంటే - భవిష్యత్తులో ఆ మంచి మన జీవితాల్లో కూడా ప్రతిస్పందిస్తుందనిలి తెలిపారు.. ఈ కార్యక్రమంలో బూహ్యావరపు ప్రతాప్, కొమరవరపు రవి, ఆర్ఎస్ బ్యాటరీస్ సంపత్,దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 17 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరికపల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, శివంపేట మండల పాక్స్ చెర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో పాంబండ (భీమ్లా తాండ, సీతారాం తాండ, గ్రామపంచాయతీ, ) తండాలకు చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడుగురి మృతదేహాలు వుండగా ఆసుపత్రిని సందర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. భీమ్లా తాండ, కుటుంబానికి అక్షరాల 5,000 వేల రూపాయలు మరియు సీతారాం తాండ, కుటుంబానికి అక్షరాల 5,000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మన ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చెర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంతం రావు, నవీన్ గుప్త నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజక వర్గం: అక్టోబర్: 17




భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హాలియా లో నాగార్జునసాగర్ శాసనసభ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కు%శీ%దూరు జై వీర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజ్ రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలనీ పేద మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్షిప్ ల మీద చదివే విద్యార్థుల కు దాదాపు 8,240కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజ్ రియాంబర్స్ మెంట్ విడుదల చేయకుండా పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యని ఎలా కొనసాగించాలి అని అన్నారు అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు తక్షణమే అద్దె చెల్లింపులు చేయాలి, ఇంటిగ్రెటెడ్ గురుకులాలు అంటూ ఉన్న గురుకులాల సమస్యలు విస్మరించడం సరికాదు , అదే విధంగా స్థానిక హాలియా లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన పనులు త్వరగా పూర్తి చేయాలనీ అదే విధానం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థుల కు బాత్రూమ్స్ లేక ఇబ్బందిగా ఉంది అని మరియు ప్రహరీ గోడ పనులు పూర్తి చేయాలనీ, తిరుమలగిరి కేజీబీవీ తిరుమలగిరి లో ఉన్న బిసి బాయ్స్ హాస్టల్ కి నిడమనూర్ బిసి బాయ్స్ త్రిప్రారం లో ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ కి తక్షణమే సొంత భవనం నిర్మించాలని అదే విధంగా ప్రభుత్వ పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అనుముల మండల కమిటీ సభ్యులు వర్షిత్, నాగరాజు, సంతోష్, గణేష్ దాత్తూ తదితరులు పాల్గొన్నారు.

# డి ఫాల్టర్లకు ఈ సీజన్లో ధాన్యం కేటాయించము

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



డి ఫాల్టర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఈ సీజన్లో ధాన్యం కేటాయించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ధాన్యం కొనుగోలుపై ఏర్పాటైన సబ్ కమిటీ రెండవ సమావేశంలో వారు స్పష్టం చేశారు. డిఫాల్టర్లు బియ్యాన్ని మొత్తం త్వరితగతన ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. డి ఫాల్టర్ల విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని నిర్ణయించినట్టు తెలిపారు. సన్న బియ్యం 100 కేజీలు బిల్లింగ్ చేస్తే 58 కిలోల బియ్యం వస్తుందని,100 కేజీల దొడ్డు ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 67 కేజీల బియ్యం వస్తుందని , ట్రాన్స్పోర్ట్, కస్టడీ, మిల్లింగ్ చార్జీల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిందని మిల్లర్లు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు,శ్రీధర్ బాబు.ఆన్లైన్ లో సమావేశములో పాల్గొన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు,రఘునందన్ రావు, కమిషనర్ డీఎస్ చౌహన్, జిఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
మణుగూరులో చుక్కల నుంటుతున్న కూరగాయల ధరలను అదుపు చేయాలి
నకిలీ నిత్యవసర వస్తువుల పై నిఘా పెట్టాలి
మణుగూరు తహశీల్దార్ వి. రాఘవ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు

మణుగూరులో చుక్కల నుంటుతున్న కూరగాయల ధరలను అదుపు చేయాలి నకిలీపై నిఘా పెట్టాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్ వి.రాఘవ రెడ్డి కి గురువారం నాడు వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణుగూరులో కూరగాయల అధిక ధరలు మధ్యతరగతి నిరుపేదలకు అందుబాటులో లేవని ఆంధ్రాలో ఏ ప్రాంతం ముంపునకు గురైనా ఆ సాకుతో మణుగూరులో కూరగాయలు రేట్లు అమాంతం పెంచేస్తున్నారని.కూరగాయల వ్యాపారులు సిండికేట్ గా మారి వారానికి రెండు సార్లు పాటల కొట్టని మరొకటని అధిక రేట్లకు అమ్మి వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. దళారులు సంఘటితంగా రైతులను మార్కెట్లో నేరుగా అమ్మనీయని పరిస్థితి మణుగూరు అధిక రేట్ల కూరగాయలపై పూర్తిస్థాయి అధ్యనయం చేసి వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.అదేవిధంగా నకిలీ టీ పొడి నకిలీ పాలు మరియు నిత్యవసర వస్తువులలో అనేకం నకిలీ అయ్యాయని కొంతమంది వ్యాపారుల స్వార్థానికి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇటీవల భారీ వర్షాలు మణుగూరును ముంచెత్తిన సమయంలో ఎమ్మెల్యేని కలెక్టర్ ని ఇతర అధికారులను సిబ్బందిని స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకొని ప్రజలకు ఆయన అందించిన అండదండలు మా మణుగూరుకు మంచి చేసే తహశీల్దార్ వచ్చారని సంతోష పడుతున్నారని ప్రశంసించారు.

# ఎస్టి వర్గీకరణ తక్షణమే చేపట్టాలి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు- రుద్రాక్షి నరసింహ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: అక్టోబర్ 17



నల్లగొండ జిల్లా హాలియా మండలం స్థానిక పంగవానికుంట గ్రామంలో సమావేశ అనంతరము తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నందుకు మరియు ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ను నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పినది అలాగే తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పినారు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అయిన తర్వాతనే ఉద్యోగాలలో పర్సంటేజ్ నిర్ణయిస్తామని చెప్పినారు వేసిన ఉద్యోగ నోటిఫికేషన్ లను కూడా ఎస్సీ ఎస్టీ వర్గీకరణను బట్టి అమలు చేస్తామని చెప్పినారుతెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమగ్ర కుటుంబ సర్వే జరిగిన తర్వాతనే సర్పంచి ఎంపిటిసి జడ్పిటిసి పదవులను రిజర్వేషన్ ప్రకారంగా అమలు చేయాలని తక్షణమే ఎస్టీ వర్గీకరణకు ఎస్సీ వర్గీకరణ మాదిరిగానే ఎస్టీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ నియమించాలని కమిషన్ నియమించలేని పక్షంలో తదుపరి కార్యాచరణను ప్రకటిస్తాము తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ డిమాండ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు వెలుగు శంకర్ వెలుగు నాగరాజు కందుల బుచ్చి రాములు మానుపాటి సతీష్ బైరు నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ నుంచి చౌటుప్పల్ హైవే వరకు సిసి రోడ్ నిర్మించాలి

/ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ళ శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అర్డివో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మోడల్ స్కూల్ నుంచి చౌటుప్పల్ హైవే వరకు సిసి రోడ్ నిర్మించాలని ఆర్డీవో కు తెలపడం జరిగింది. విద్యార్థులు అనేక గ్రామాల నుంచి చౌటుప్పల్ లో విద్యను అభ్యసించే తరుణంలో ఆటోల్లో బైకుల్లో రావడం జరుగుతుంది ఈ మట్టి రోడ్లలో గుంతలు ఉండడంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. కావున సిసి రోడ్ నిర్మించాలని కోరడం జరిగింది. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిసి రోడ్ నిర్మిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది.హామీ ఇచ్చి 10 నెలలు గడుస్తున్న పూర్తికాని సిసి రోడ్డు ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి సీసీ రోడ్డు పనిని పూర్తి చేయాలని కోరుతున్నాం. తక్షణమే సిసి రోడ్ పనులు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రకాష్ మండల కమిటీ సభ్యులు జోగు విక్రమ్, చింతల మణికంఠ ,రాము, మనీ తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

నందికొండ మున్సిపాలిటీ 9వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నాగార్జున సాగర్ నియోజక వర్గం: అక్టోబర్17:



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నడికొండ మున్సిపాలిటీ 9 వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ

## తపస్ మెదక్ జిల్లా మహిళా కార్యదర్శి గా కె. విజయ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 17:



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా మహిళా కార్యదర్శిగా కె. విజయ ఎంపీపీఎస్ తాతా పాపాన్ పల్లి,తుప్రాన్ మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ జిల్లా లో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

# కీడు వచ్చిందని ఊరు ఖాళీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి మిర్యాలగూడ: శెట్టిపాలెం: అక్టోబర్ 17 నల్గొండ జిల్లా

నల్గొండ జిల్లా మిర్యాలగూడ వేములపల్లిమండలం శెట్టిపాలెంలోఇటీవల వరుసగామరణాలు సంభవించాయి.అనారోగ్యంతో కొంతమంది,రోడ్డుప్రమాదంలోమరికొందరు, వయసు మళ్లిన వారు వరుసగామృత్యువాత పడ్డారు.గ్రామానికి.కీడుదాపరించడంతోనేఈఅనర్థాలు జరుగుతున్నాయనిభావించిన ప్రజలు భయాందోళనకుగురయ్యారు. కీడుపోవాలంటే సూర్యోదయానికి ముందే పిల్లా పెద్దలతోసహా ఊరంతా ఖాళీ.చేసి సూర్యాస్తమయంవరకుబయట ఉండాలని నిర్ణయించారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు కలుశాన్ని

## సమ్మి గౌడ్ కి అందజేసిన కాట్రపల్లి యువత



**ప్రజా గొంతుక/ కేసముద్రం /అక్టోబర్/ 17**

కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామం లో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని అదేవిధంగా ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను కాట్ర పల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి అందజేశారు.ఈ సందర్భంగాసమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం కమిటీ ద్వారా నాకు అందే విధంగా చూసిన జగన్మాతకు,కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో యువత చీకటి ప్రశాంత్ గౌడ్,సురేష్ గౌడ్, సంతోష్ గౌడ్,ప్రణయ్, మహేష్,సందీప్, సాయికుమార్, రాజకుమార్,రాజేంద్ర చారి,స్రవంతి,వెంకటేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు 14వ వార్డులో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం చుట్టూర మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ సంధగల్ల విజయ్ సతీష్,రామాలయ గుడి చైర్మన్ మురళి,నాయకులు ఊడుగు శ్రీనివాస్(అడ్వకేట్) మునుకుంట్ల సత్యనారాయణ, చింతకింది అంజయ్య,ఉడుగు మల్లేష్, ఉష్కాగుల రమేష్,చెవగోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పెరిగినబంగారం, వెండి ధరలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు బుధవారంతో పోలిస్తే.. గురువారం మళ్లీ పెరిగాయి. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 200 పెరగడంతో రూ. 71,600 కి చేరింది. అలాగే 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 220 పెరిగి.రూ. 78,100 కి చేరుకుంది. అదే విధంగా కిలో వెండి ధర రూ. 1,000 పెరిగి.రూ. 1,03,000 గా కొనసాగుతుంది.

# ఘనంగా కామ్రేడ్ చింతల గోరయ్య 8వ వర్ధంతి



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలములోని చిన్న కొండూరు గ్రామంలో కామ్రేడ్ చింతల గోరయ్య 8వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చింతపల్లి నరసింహారెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. సిపిఎం పార్టీ కోసం గోరయ్య ఎంతో కృషి చేసి వారి కుమారులను పార్టీకి అంకితం చేశారు. వారు పార్టీ వివిధ పదవులలో ఉన్నారు వారు చేసిన సేవలు ఇతర కార్యక్రమాలలో వారి కొడుకులను ఎంతో ముందుకు నడిపించి ఉత్తేజపరిచారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వారి కుటుంబ సభ్యులు చింతల యాదయ్య చింతల మధు కూతుర్లు నిర్మల అరుణ ,లక్ష్మమ్మ,ఎండి హాలీం గణేష్ పార్టీ సహాయ కార్యదర్శి ఘర్ష నరసింహ మూడవ సబ్ శాఖ కార్యదర్శి చెరుకు రమేష్ 9వ శాఖ కార్యదర్శి ఎస్కె ఇబ్రహీం డివైఎఫ్ఐ శాఖ కార్యదర్శి నత్తి నరేష్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ నాయకులు డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



పెబ్బేరు మండల పరిధి తోమాలపల్లి గ్రామంలో ఆదికవి మహా ఋషి వాల్మీకి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు,గురువారం ఉదయం సుప్రభాత సేవలు మొదలుకొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూల తో అలంకరణ చేస్తూ పెద్ద ఎత్తున పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణమధు,బోయ ఆనంద్, వెంకటయ్య,అబ్దుల్లా,రామన్ గౌడు,ముష్టి రాముడు,మాజీ ఎంపిటిసి లావణ్య మొగులన్న,డీలర్ మన్యం,ఉమేష్ గౌడ్,భరత్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన గాలి రవి కుమార్ ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



నల్గొండ లో యాదమ్మా హాస్పిటల్ లో అనారోగ్య కారణాల వలన చికిత్స పొందుతున్న గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన మళ్ళోజు రవీంద్రచారి ని పరామర్శించిన గుర్రంపోడ్ జడ్పీటీసీ,గాలి రవి కుమార్ అనంతరం హాస్పిటల్ డాక్టర్స్ తో మాట్లాడి ఆరోగ్య సమస్య ని తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని తెలిపారు.హైదరాబాద్ యశోద హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ తో మాట్లాడి %నాజ% ఏర్పాటు చేసి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపి వారికీ ఆర్థిక సహాయం అందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దయాకర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ / బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం. చిట్టిబాబుకు, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్యకు, రామాపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మికి, చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మకు ఈ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ తదితరులు ఉన్నారు.

# నిడమనూరు మార్కెట్ కమిటీచైర్మన్ ని కలిసిశుభాకాంక్షలు తెలియజేసిన

నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 17 నాగార్జునసాగర్ నియోజకవర్గం: నిడమనూరు



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసినటువంటి అంకతి సత్యం కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించడం జరిగినది ఇలాంటి పదవులు మరెన్నో అధిగమించాలని మనసారా కోరుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విశ్వనాధుల రమేష్ చారి ,ఉన్నం చిన్న వీరయ్య, వెంకటరమణ, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, అనుముల నరసింహ చారి, తుడుమెళ్ళ వెంకట చారి, ముక్కరోజు జ్ఞానేశ్వర్ చారి, వీరమల్ల రాము, మంచి కంటి శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు

# కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణకు రావాలని ఆహ్వానం ఇస్తున్న జేఏసీ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ములుగు జిల్లా ఏటూరు నాగారం ఆకుల వారి ఘనపురం వై జంక్షన్ స్థలంలో ఆదివాసి పోరాట యోధులు కొమరం భీమ్ విగ్ర ఆవిష్కరణకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావు ని మర్యాదపూర్వకంగా కలిసిఆహ్వాన పత్రాన్ని ఇచ్చి అలాగే 84వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 24న ఎటూరు నాగారంలో ఏర్పాటు చేస్తున్న కొమరం భీం విగ్రహ ఆవిష్కరణకు ఆదివాసి ప్రజలు ప్రజాప్రతినిధులు ఆదివాసి మేధావులు ఉద్యోగస్తులు విద్యార్థులు అందరూ ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ యొక్క కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ ఒక కార్యక్రమంలో ఆది వాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్. ఆదివాసి సీనియర్ లాయర్ పర్షిక సోమరాజు. సీనియర్ ఆదివాసి నాయకులు కుంజా శ్రీనివాసరావు. పోదెం కృష్ణ ప్రసాద్. టి. డబ్ల్యూ. టి. యు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సందా మహేష్. తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# టీ యూ సి ఐ లో ఐ యఫ్ టీ యూ విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**




దేశం వ్యాప్తంగా కార్మిక వర్గం పై దాడి తీవ్రత అవుతుంది ఆయా దేశాల ఆర్థిక సంక్షోభాల పర్యవేసనాలలో సమశక్తులపైనే తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయని. 40 సంవత్సరాల ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకుంటూ వస్తుంది దేశవ్యాప్తంగా కార్మికుల్ని ఐక్యం చేసే కార్యక్రమంలో భాగంగా 14 రాష్ట్రాల నిర్మాణంలో ఉన్నటీ యూ సి ఐ లో ఐ ఎఫ్ టి యు విలీన సభ హైదరాబాద్ సుందర విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ 20 తారీకు ఉదయం 10 గంటలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు ఖమ్మం ఏరియా నాయకులు ఆడెపు కోటేశ్వరరావు ఏం ప్రభాకరు అన్నారు. చింతకాని మండల కేంద్రంలో విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి అనేకమంది కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని ఆ సంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి ఎలాంటి చట్టాలు లేక బానిసలుగా బ్రతుకుతున్నారు . వారి హక్కులను కాపాడుకోవడానికి దేశ వ్యాప్తంగా ఒక కార్మిక సంఘం ఆవశ్యకత ఉన్నదని ఐ యఫ్ టీ యూ భావించి టి యు సి ఐ లో విలీనం కావాల్సిన పరిస్థితి ఏర్పడదని భవిష్యత్తులో దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం పోరాల్సిన బాధ్యత టియుసి మీద ఉన్నదని వారన్నారు

అక్టోబర్ 20న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు విలీన సభలో కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మికులు పి శ్రీను ఎస్.కె దస్తగిరి టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంకెళ్ళు మోస్తున్న మీడియాకు షోయబ్ స్ఫూర్తి

**ఘనంగా షోయబుల్లా ఖాన్ 104వ జయంతి వేడుకలు**

ప్రజా గొంతుక/ కొత్తగూడ/ అక్టోబర్ /17



పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక విలువలు కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన అక్షర యోధుడు షోయబుల్లా ఖాన్ అని, మతోన్మాదం దేశమంతటా మరోసారి ప్రజ్వరిల్లుతున్న ప్రస్తుత తరుణంలో ఆయన పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉంది అని, ఆయన బోధించిన సమభావన స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె. సల్మాన్ పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల కేంద్రము లో షోయబుల్లా ఖాన్ 104 వ జయతి నీ పురస్కరించుకొని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో నీ బురుగుంపు ఎంపీయూపిఎస్ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐజేయూ మండల అధ్యక్షులు ఎస్. కె. సల్మాన్ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకొని ప్రభుత్వోద్యోగంలో చేరకుండా ఆదాయం తక్కువైనప్పటికీ జర్నలిస్టు వృత్తిని షోయబ్ ఎంచుకున్నారు అని, జీ హుజూర్ అనకుండా స్వేచ్ఛగా బతకడమే గాకుండా పదిమందిని చైతన్యపరిచేందుకు ఈ రంగమే గొప్పదని తలిచిండు అని 'తేజ్' రాయత్, ఇమ్రోజ్, అనే పత్రికలను స్థాపించి నిజాం ప్రభుత్వాన్ని, అధికార వర్గాన్ని విమర్శించడంతో పాటు బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలంటూ ధైర్యంగా కథనాలను రాసి, కాసిమ్ రజ్వీ, ఆయన నేతృత్వం వహిస్తున్న సంస్థ 'ఇత్తెహాదుల్ ముస్లిమీన్' ప్రచారంలో పెట్టే రెచ్చగొట్టే ప్రసంగాలను ఎండగడుతూ వ్యాసాలు, సంపాదకీయాలు, వ్యాఖ్యలు రాశారు అని, ఇవ్వాళ పత్రికా స్వేచ్ఛ ర్యాంకింగ్‌ల్లో మొత్తం 180 దేశాల్లో ఇండియా 161వ స్థానంలో ఉన్నది. 'రిపోర్టర్స్ విత్‌ఔట్ బార్డర్స్' అనే సంస్థ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలిస్టు రవీష్‌కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్యకృత్యమయింది. ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన హైదరాబాద్ వీరుడు షోయబుల్లా ఖాన్‌ని మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలి అని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం. ఆయన చనిపోయి 75 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నది. రాజ్యాంగం మనకు ఆర్టికల్ 19(1)ఎ లో కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతున్నది. ఇట్లాంటి సందర్భంలో మనం మరింతగా షోయబుల్లాఖాన్ లాంటి త్యాగధనుల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి. ఇది సెక్యులర్ శక్తులు ప్రస్తుత మతోన్మాద సందర్భంలో చేయాల్సిన అవసరమైన పనీ అని, ప్రస్తుతం దేశమంతటా రగులుస్తున్న చిచ్చును చల్లార్చాలన్నా, షోయబ్ ఆశయాలు సదా ప్రచారంలో ఉండాలన్నా ఆయన స్మారకంగా ప్రతియేటా 'హిందూ%-%ముస్లిం' ఐక్యతను కాపాడి, పెంపొందించే ఒక ఉత్తమ జర్నలిస్టుకు తెలంగాణ 'మీడియా అకాడెమి' తరపున అవార్డు ఇవ్వాల్సిన అవసరమున్నది. అంతేగాదు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరమున్నది సల్మాన్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు అడ్డగట్ల నరేందర్, ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరుశురాం, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ఉబ్బనీ శ్రీహరి, సంతోష్, ఎజాజ్ అలీ, రాజుకుమార్, దేవేందర్, రాకేష్, వెంకన్న, అశోక్ , తదితరులు పాల్గొన్నారు...

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం, బియ్యం వితరణ

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 17**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన దామెర మల్లయ్య (మాస్) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు విషయం తెలుసుకున్న పత్తిపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుల ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబం పేదరికం కావడంతో ఆసరాగా 1000 రూపాయలు, 25 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం మృతి పై వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి దైర్యం చెప్పారు. వీరితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుడుం రవీందర్, గజ్జి రమేష్ గ్రామస్తులు గజ్జి సాంబయ్య, పోతుగంటి స్వామి, పెండల పోషయ్య ఉన్నారు.

# వాల్మీకి మహర్షి గొప్ప వ్యక్తి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ )అక్టోబర్. 17.24.





మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతినీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా ప్రకటించినందున గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు బీజేపీ సభ్యత్వ నమోదు..




**పరిగి పట్టణ కేంద్రంలోని 3 వార్డులో వార్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలోని 3 వార్డులో బిజెపి పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి వార్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవ్వడానికి ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. పరిగి నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వ నమోదు మూడో వార్డు నుంచి మొదటి స్థానంలో ఉండే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పరిగి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షులు సౌందర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, జిల్లా కార్యదర్శి పెంటయ్య, జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ శ్రీశైలం, పరిగి పట్టణ కోశాధికారి జైశ్రీరామ్, బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బిజెపి నాయకులు ఎస్వి శీను, బూత్ అధ్యక్షులు అరుణ్, వినయ్, యువమోర్చా నాయకులు సాయికిరణ్, శివ కుమార్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల అభివృద్ధి కొరకు 19.70 కోట్ల రూపాయల నిధులు మంజూరు

హర్షం వ్యక్తం చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



Madhira CRR Sanctions

| S. No. | District | Assembly Constituency | Mandal | Name of the Road | Length ( in Km ) | Estimate Cost (Rs. Lakhs) |
|---|---|---|---|---|---|---|
| 1 | Khammam | Madhira | Bonakal | BT R/F Garlapadu to Ramapuram PR Road to Patharlapadu to Govindapuram PR Road along Bonakal Branch Canal | 3.00 | 670.00 |
| 2 | Khammam | Madhira | Bonakal | BT R/F Govindapuram to Patharlapadu Upto Bonakal Branch Canal | 2.20 | 460.00 |
| 3 | Khammam | Madhira | Bonakal | BT R/F Govindapuram to International School at Thutikuntla Road | 1.10 | 260.00 |
| 4 | Khammam | Madhira | Bonakal | BT R/F Govindapuram Patharlapadu Road to Integrated Residential School | 1.00 | 230.00 |
| 5 | Khammam | Madhira | Bonakal | Govindpuram to Vallapuram | 3.50 | 340.00 |
| 6 | Khammam | Madhira | Chinthakani | BT R/F Nagulavancha Thirlapuram R&B road to Chintakani via Tummalammacheruvu | 5.00 | 540.00 |
| | | | | | 15.80 | 2500.00 |

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశాల కృషి చేస్తున్న విషయం తెలిసిందే.అందుకు తాను పదవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి భారీగా నిధులు సమకూరుస్తూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు.తాజాగా మండలంలో బీటీ రోడ్ల అభివృద్ధి కోసం 19.70 కోట్ల,లక్షల రూపాయలు కేటాయిస్తూ జీవో జారీ చేశారు.ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యమైన ధాన్యన్ని అరబెట్టి కేంద్రాలకు రైతులు తీసుకరావాలి. జిల్లా కలెక్టర్





ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. (కరుణాకర్ ). అక్టోబర్ 17.24.

వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వర్షాలు కురుస్తున్నాయి ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యం తూకం వేయడానికి వేయింగ్ మిషన్, గాని సంచులు, తదితర ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వరి పంటను రైతులు ఆర్బెట్టుకొని సెంటర్ కు తీసుకురావాలని తెలియజేయాలని సూచించారు. అలాగే ధాన్యం ను శుభ్రం చేసుకొని వ్వచ్చే విధంగా రైతులకు తెలియజేయాలని అన్నారు. ప్రతీ రైతుకు టోకెన్ జారీ చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి నీ వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ప్రతీ సంచి పై సెంటర్ నెంబర్ , జిల్లా కోడ్ ను వేయాలని తెలిపారు. వరి ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, పౌరసరఫరాల అధికారులు, జిల్లా సహకార అధికారి, గ్రామస్తులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు. పౌష్టికారం అందజేయాలి. జిల్లా కలెక్టర్. సూచన





ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి (కరుణాకర్ )అక్టోబర్. 17.24

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున గాంధారి మండలం ముదోలి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పెద వర్గాల పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం అందించడం జరుగుతున్నదని, వాటిని సక్రమంగా అందించాలని అన్నారు. చిన్నారులకు ఆటపాటలు, విద్యాబుద్ధులు నేర్పించాలని తెలిపారు. కేంద్రంలో 25 మంది పిల్లలను నమోదు చేయగా 17 మంది మాత్రమే అటెండెన్స్ ఉందని, మిగతా పిల్లలను కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఆరోగ్యవంతంగా లేని పిల్లలకు బాలామృతం అందించాలని తెలిపారు. పోషకాహార లోపం కలిగిన పిల్లల్ని స్థానికులు దత్తత తీసుకొని న్యూట్రిషన్ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు , వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, కేంద్రానికి రాని పిల్లలను వచ్చే విధంగా వారి పోషకులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని %జణూూ%, సూపర్వైజర్లతో అన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులు శుభ్రంగా లేవని, వాటిని శుభ్రపరచాలి ప్రిన్సిపాల్ కు తెలిపారు. గతంలో పాఠశాలల్లో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ సతీష్ రెడ్డి, సి.డి. పి. ఒ. స్వరూప రాణి, సూపర్వైజర్ వినోదిని, మండల విద్యాధికారి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు వెంటనే చేయాలి సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు గురువారం రోజున ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామం మార్కెట్ యార్డులో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ధాన్యాలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని వారు అన్నారు ఇప్పటికే రైతులు వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్ యార్డులో పోసారు అని వర్షాలు వస్తుండడంతో రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యం మార్కెట్ యార్డులో తడిసి రైతు నష్టపోయే అవకాశం ఉందని గతంలోనే వర్షాలు పడి ధాన్యం తడవడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందుకనే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మాది రైతు ప్రభుత్వం అని అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు సన్న ధాన్యానికి మాత్రమే 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదని దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని రైతు పండించిన ప్రతి గింజ వరి దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు కోత విధించకుండా సరైన ధరను ఇస్తూ క్వింటాలుకు ధాన్యాన్ని ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం. యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మత్రిపల్లి .మల్లయ్య, భాష బోయిన .బుగ్గయ్య, మారుపాక. సత్తయ్య, ఆవనగంటి. సోమయ్య, బండ. బీరయ్య, నిమ్మనగోటి. మల్లయ్య, కూరెళ్ళ. నాగయ్య ,మారుపాక .ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన వారికి పూర్తి జీతం చెల్లించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మినీ టీచర్ నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చర్ల ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ప్రాజెక్ట్ సిఐటియు నాయకులు స్వరూప మాట్లాడుతూ మినీ టీచర్ల నుంచి మెయిన్ టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చినప్పటికీ ఒక నెల పూర్తి జీతం ఒక నెల సగం జీవితం చెల్లిస్తూ వర్కర్లను తీవ్ర మనోవేదనకు ప్రభుత్వం గురి చేస్తుందని పేర్కొన్నారు.గత ఐదు నెలలుగా సగం జీవితం చెల్లిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ పొందిన టీచర్లను మోసగిస్తుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కుల్ని సైతం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లను ప్రభుత్వం ఇబ్బందులపాలుజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంప్రమ్షెషన్ పొందిన వారందరికీ ప్రతి నెల పూర్తి జీతం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉంచిన సగం జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేయాలని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన కురిసినట్టే ఉందని విమర్శించారు .ఇప్పటికైనా స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు.అనంతరం సమస్యలతో కూడిన ఎంత పత్రాన్ని సిడిపిఓ చైతన్యకు అందజేశారు.

# ప్రతి ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు చేయుంచు కోవాలి జిల్లా. కలెక్టర్. కార్యాలయం క్యాంపు నిర్వహణ.



ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ ). అక్టోబర్ 17.24.

ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించికోవాలని, దైనందిన జీవితంలో ప్రతీ ఒక ఉద్యోగి తన ఆరోగ్య పరిరక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్తంగా గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు పలు పరీక్షల నిర్వహణ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 370 మంది ఉద్యోగులు వివిధ పరీక్షలు నిర్వహించుకున్నారు. సి.బి.పి., ఎల్.ఎఫ్.టీ.,బ్లడ్ యూరియా, ఏ1సి, మొదలగు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో కొంతమందికి శు క్రవారం రోజున డాక్టర్ల సూచన మేరకు లిపిడ్ ప్రొఫైల్, బి 12, థైరాయిడ్, తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, %ఖూౌూ% అధ్యక్షులు రాజారాం, కార్యదర్శి దయానంద్, టీ.ఎన్.జి. ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు భూమాన్న, టీ.జి. ఒ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## వలిగొండ చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

# చేపట్టిన.ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



### వలిగొండ అక్టోబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం వలిగొండ చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వలిగొండ చెరువులో చేప పిల్లల పెంపకానికి చెరువులో చేప పిల్లలను వదిలిపెట్టారు ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఉచిత చేప పిల్లల పంపిణీ వలన మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే

## విడుదల చేయాలి. ఎల్ దశరత్ డిమాండ్ సి పి ఐ.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్. 17.24.



భారత కమ్యూనిస్టు పార్టీ....సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి మరియు అఖిల భారత విద్యార్థి సమైక్య. %ూ×ూఖీ% కామారెడ్డి జిల్లా బాధ్యులుగా పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్. భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ ఏఐటీయూసీ . కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్ డిగ్రీ పై స్థాయి చదువుతున్న నిరుపేద కుటుంబాలకు ఫీజు రీమెంటు వెంటనే విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున కామారెడ్డిలో ప్రజాసంఘాలను కార్మిక సంఘాల విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమానికి శ్రీకారం చూస్తామని వారన్నారు

# కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని రూపించిన వ్యక్తి రెడ్డిపల్లి గాజుల కృష్ణ





ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ అక్టోబర్ 17

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామం సరస్వతి మాత నిలయంగా భావిస్తారు అనేకమంది ఉపాధ్యాయ వృత్తి తోపాటు వివిధ రంగాలకు సంబంధించిన ఉద్యోగాల్లో ఉన్నత స్థానంలో నియామకం కావడం జరిగింది అటువంటి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల కృష్ణ చిన్నతనం నుండి కష్టపడి చదువుకుంటూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ అవసరమైన సందర్భాల్లో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించారు అదేవిధంగా కొద్ది కాలం పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో ప్రచారక్ కూడా దేశ సేవ కొరకు పని చేయడం జరిగింది తర్వాత పెయింటింగ్ పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తూ స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో డి ఈ డి మరియు బీఈడీ లను తిరుపతి నుండి పూర్తి చేసి డీఎస్సీ 2024లో కష్టపడి చదివి స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా మహబూబ్ నగర్ లో వీరన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా నియామకం కావటం జరిగినది. ఈ సందర్భంగా రెడ్డిపల్లి లోని గ్రామ ప్రజలు మిత్రులు అభినందనలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది

# గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబాన్ని

## పరామర్శించిన బీఆర్ఎస్ మండల శాఖ


ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు(ఎం)



ఆత్మకూరు మండలం సింగారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పన్నాల వెంకటరెడ్డి, తిరుమల రెడ్డి ల తండ్రి పన్నాల మల్లారెడ్డి అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కే హెచ్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మండల శాఖ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, స్థానిక మాజీ ఎంపీటీసీ పల్లెర్ల. సత్యనారాయణ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల. విజయ్, శ్రీహరి ,వల్లాల .రాములు, పంజాల. మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన

# కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మధిర మండలం మల్లవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర వెంకటేశ్వరరావు లక్ష్మీ దంపతుల కుమార్తె చిరంజీవి ప్రశాంతి నవకాంత్ ల వివాహ నిత్య తాంబూలాల కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి న మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ కరివేద రాంబాబు మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు కరివేద శ్రీకాంత్ మందడపు రాణి మురళి ఓబుల లక్ష్మారెడ్డి బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# పచ్చదనం పరిశుభ్రత మీద సమీక్ష

## నిర్వహించిన ఎంపీడీవో రాములు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు(ఎం)



ఆత్మకూర్ మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులకి, ఉపాధి హామీ సిబ్బంది కి ఫీల్డ్ అసిస్టెంట్ కి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది..ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో పచ్చదనం -పరిశుభ్రత ప్రతి రోజు నిర్వహించాలని కార్యదర్శులకి, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేశారు..అదేవిదంగా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురించి, ఎల్ ఆర్ ఎస్ సర్వే గురించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.సమీక్షలో పాల్గొన్న ఇంచార్జి ఎంపీఓ లోకేశ్వర్ రెడ్డి, ఏపీవో రమేష్, ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీశైలం, మల్లేశం, యాదిరెడ్డి, నిర్మల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపేట గ్రామంలో పోచమ్మతల్లి భూలక్ష్మి మహాలక్ష్మి నాలుగవ వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



పోతిరెడ్డి పేట గ్రామంలో పోచమ్మ తల్లి నాభి శిల భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా పోచమ్మ తల్లిని గ్రామ నలువీదులలో ఊరేగించి అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించినారు ఇట్టి ఉత్సవ కార్యక్రమములో పాల్గొన్న గ్రామ బీసీ నాయకులు పెన్షనర్ సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పట్నం నుండి పల్లె వరకు ప్రజలందరూ తండోపతండాలుగా తరలివచ్చి పోతిరెడ్డి పేట పోచమ్మ తల్లిని అనునిత్యము దర్శించుకొని మొక్కులు చెల్లించి అమ్మవారి కృపకు పాత్రులవుతారని తెలియజేస్తూ అమ్మవారి దీవెనలు గ్రామ ప్రజలతో పాటు అందరూ కూడా పొందాలని ఆ పోచమ్మ తల్లి అందరిని ఆయురారోగ్యములతో సుఖశాంతులతో జీవించేటట్టుగా చూడాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరూ ఎల్లప్పుడూ ఆనందంతో జీవించాలని ఆకాంక్షించినారు ఇక ముందు కూడా అమ్మవారి ఉత్సవ కార్యక్రమాలను ఇంతకంటే ఘనంగా ఎల్లప్పుడూ నిర్వహించాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించినారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, సందేల వెంకన్న రాజు కమిటీ చైర్మన్ మూలచంద్రశేఖర్ రెడ్డి, మంతెన సురేందర్, డాక్టర్ మామిడి రమేష్ తో పాటు కమిటీ సభ్యులు తంగేపల్లి సమ్మయ్య, సందుపట్ల రాజేందర్, జూపాక కృష్ణమూర్తి, పైడిపల్లి శ్రీనివాస్, కొండూరి సమ్మయ్య, బొల్లవేణి శంకర్, వెన్నంపల్లి నాగరాజు, గాజే పోచయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఉత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయంగావించినారు.

# వికలాంగుల పెన్షన్లు పెంచాలని డిమాండ్: ఉద్యమానికి పిలుపు

## ఎన్పిఆర్డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేర్కోని రాజు

ప్రజా గొంతుక :, షాద్ నగర్



వికలాంగుల హక్కుల రక్షణ కోసం ఎన్పిఆర్డీ (నేషనల్ ప్లాట్ఫాం ఫర్ ది రైట్స్ ఆఫ్ ద డిసేబుల్) రాష్ట్ర సదస్సు వనపర్తి జిల్లా సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేర్కోని రాజు మాట్లాడుతూ, వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆయన పేర్కొన్న ముఖ్యాంశాలు:

1. పెన్షన్లు పెంపు: కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు కేవలం ?300 మాత్రమే పెన్షన్ అందజేస్తోంది. ఈ మొత్తం విలువ లేకుండా పోయిందని, పెన్షన్ను కనీసం ?5000కి పెంచాలని డిమాండ్ చేశారు.
2. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం: నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోవడం లేదని, దేశంలో 81 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ చేయాల్సిన స్థితి నెలకొనడాన్ని ఎత్తిచూపారు. పేదరికం తగ్గిందని చెబుతున్నా, వాస్తవానికి పరిస్థితులు మరింత దిగజారిపోయాయని విమర్శించారు.
3. ఉద్యోగ అవకాశాలు: వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదని, కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపులు కల్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు.
4. రాష్ట్ర స్థాయి మహాసభలు: అక్టోబర్ 25-26 తేదీల్లో హైదరాబాద్లో ఎన్పిఆర్డీ రాష్ట్ర 4వ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలకు 33 జిల్లాల నుండి 450 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.

సదస్సులో పాల్గొన్న నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికలాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## మత్స సహకార సంఘం



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెం గ్రామానికి చెందిన గండి భీమయ్య ముదిరాజ్ అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందిన విషయం మత్స సహకార సంఘ సభ్యులు తెలుసుకొని వారి కుటుంబానికి చాపలగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.మరియు ఆ కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడంతో పాటు మత్స సహకార సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కలిపించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పేర్కొంపల్లి మొగులయ్య ముదిరాజ్,సిద్దయ్య, సంఘ సభ్యులు సాయన్న,కొండ రాములు,నర్సింలు,చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ఉన్నారు.

# హమాలీల బ్రతుకులు మారాలి: ఏఐటీయూసీ పోరాటానికి పిలుపు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు
ప్రజ గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రాష్ట్ర ప్రభుత్వం హమాలి, భావన నిర్మాణ కార్మికులకు తక్షణమే పెన్షన్ అమలు చేయాలని డిమాండ్.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హమాలీల సమస్యలను పరిష్కరించడానికి ఏఐటీయూసీ నాయకత్వంలో పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. గురువారం కిస్మత్పురలో సివిల్ సప్లై గోదాములో హమాలీ కార్మికులతో సమావేశమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రధానాంశాలు:

1. ఆరోగ్య సౌకర్యాలు లేమి: హమాలీలకు ప్రమాదాల సమయంలో ఆరోగ్య కార్డులు లేకపోవడం, ఈఎస్ఐ సదుపాయం అందకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
2. పెన్షన్ డిమాండ్: వృద్ధాప్యంలో సహకారం లేకపోవడం వల్ల హమాలీల బ్రతుకులు దుర్భరమవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెన్షన్ అమలు చేయాలని కోరారు.
3. ఉద్యోగ గుర్తింపు: కూలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.
4. సమావేశం ఆహ్వానం: అక్టోబర్ 20న రాజేంద్రనగర్‌లో జరిగే హమాలీ మీటింగ్‌కు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించి, తదుపరి పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు ముదిరాజ్, మరియు అనేక హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మండల బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు(ఎం)



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మెరుగు కృష్ణ (కావలి ) చిన్న కుమారుడు నరేష్ మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కే హెచ్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బీ ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఆత్మకూర్ ఎం మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్ , జిల్లా నాయకులు కోరే బిక్షపతి, సీనియర్ నాయకులు నాతి రాజు గౌడ్, మల్ల బీరయ్య, ఎండీ అజిమోద్దీన్, పాశం శేఖర్ నాతి బిక్షపతి, పొన్న గాని జహంగీర్ గౌడ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరుతూ

తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నాలుగో రోజుకు చేరిన డిగ్రీ కళాశాలల బంద్
కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం జిల్లా జనరల్ సెక్రెటరీ సైదారావు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యులు తీకుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ జూనియర్ వివిధ కళాశాలలో మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ టీపీడీపీఎంఏ డిగ్రీ కళాశాల బంద్ కు పిలుపునివ్వడంతో కళాశాల బంద్ గురువారానికి నాలుగో రోజుకు చేరింది. టిపి డిపిఎంఏ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్ నుంచి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లుగా డిగ్రీ, జూనియర్ కళాశాలకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకులు అనేక ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు యజమాన్యాలు అద్దె చెల్లించలేని దుస్థితి దాపురించిందని, అధ్యాపకులకు వేతనాలు చెల్లించే పరిస్థితి లేదని వాపోయారు. అధ్యాపకులకు వేతనాలు చెల్లించడానికి కనీసం అప్పు చేసి చెల్లిద్దామంటే ఎవరు ఇచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ప్రైవేట్ కళాశాలలను, అధ్యాపకులను ఆదుకుంటామని పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నీటి మూటలు గానే మిగిలాయని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరలో పెండింగ్ లో ఉన్న 650 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ డి, అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, ఆర్ కె ఎల్ కె డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ త్యాగరాజు, గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి, నరేందర్, మహర్షి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి , ప్రిన్సిపాల్ పి, నగేష్,వైస్ ప్రిన్సిపాల్ జి, రమాదేవి,ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సత్యంబాబు, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి,సాయి గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక






ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గురువారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆదేశానుసారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల కన్వీనర్ గట్టు సుధాకర్ మండల అధికార ప్రతినిధిగా ఈ పూరి శేఖర్ ను, కార్యదర్శిగా మల్లెబోయిన లక్ష్మయ్య ను, ప్రచార కార్యదర్శి గా చీమకండ్ల శ్రీనివాస్ ను, కోశాధికారి గా సిలివేరు శ్రీశైలం ను సాంస్కృతిక కార్యదర్శిగా చిలువేరు కృష్ణ ను కార్యవర్గ సభ్యులు గా జిన్నమోని బుగ్గ రాములు,కోయిగూర బాబు, చీకూరి వెంకటేశం లను మండల కమిటీలో నియమించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల కమిటీలో మమ్మలను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు నల్లగొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సమ్మిశెట్టి క్రిస్టఫర్ కు అదేవిధంగా మండల కన్వీనర్ గట్టు సుధాకర్ కు కృతజ్ఞతలు చేశారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 17: రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన అధ్యక్షుడిగా అబ్బాపూర్ గ్రామానికి చెందిన బాదం ప్రవీణ్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయం లో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా పల్లెపాటి సమ్మిరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్, జనరల్ సెక్రటరీ గా గురిజాల సహొదర్ రెడ్డి, జిల్లా కోశాధికారి గా ఎలగందుల మోహన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొమురవెల్లి హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షులుగా కాసిడి సుదర్శన్ రెడ్డి,అక్కల రఘోత్తం, జిల్లా సంయుక్త కార్యదర్శులు గా ద్యాగల భద్రయ్య, వి ఎన్ రెడ్డి, జిల్లా %వష% మెంబెర్స్ గా లక్ష్మి నారాయణ, వేలెంధర్ తో పాటు శాశ్వత ఆహ్వానితులు గా అనిల్ కుమార్, శ్రవణ్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందు కు అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గోమాత(ఆవు)ను జాతీయ జంతువుగా ప్రకటించాలి

గో సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత ఘనపూర్ గోశాల నుండి అయ్యప్ప స్వామి మోత్కూర్ చెన్నయ్య,పవన్ శబరి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర
పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేంద్ర గౌడ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మోత్కూరు చెన్నయ్య స్వామి మరియు పవన్ కుమార్ కలిసి గురువారం ఘనపూర్ శివరామలింగేశ్వర గోశాలను సందర్శించి గోమాత పూజ అనంతరం కుల్కచర్ల మండల కేంద్రం మీదుగా అయ్యప్ప స్వామి కొండ నుండి గో సంరక్షణ ప్రతి ఒక్కరు పట్టించాలని,ఆవును జాతీయ జంతుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు శబరిమలకు మహా పాదయాత్ర చేయడం జరుగుతుందని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేంద్ర గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యావత్ హిందూ సమాజాన్ని తట్టి లేపే విధంగా అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా గొప్ప సంకల్పంతో ఈ పాదయాత్ర చేయడం అభినందనీయమని కొనియాడారు. గోమాత గో సంరక్షణ కోసం అయ్యప్ప స్వాములు గొప్ప మనస్సుతో పాదయాత్ర చేయడం గొప్ప విశేషం అని అన్నారు.నేటి సమాజం చెన్నయ్య స్వామిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వామిజంగం చంద్రశేఖర్, రాఘవేంద్ర చారి,శ్రీనివాస్,దత్తు, చేపల పెంటయ్య,బోరకొండ కేశవులు, జెల్ల నర్సింలు, శివకుమార్,మైత్రి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# హిందీ పండిత్ ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణకు ఆత్మీయ సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ లో డబ్బా ప్రభుత్వ పాఠశాల లో పని చేస్తున్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీ. ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అల్లకట్టు సత్యనారాయణ కి గురు పౌర్ణమి సందర్భంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ అవార్డు లు పొందిన సందర్భంగా డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లింగంపల్లి లక్ష్మీ, పాఠశాల కమిటీ మరియు ఉపాధ్యాయులు ఆత్మీయ సన్మానం చేశారు.

## ఆకస్మికంగా మృతిచెందిన ఉపాధి హామీ టీఏ కిరణ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు(ఎం)

వికారాబాద్ జిల్లా తాండూరు మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం టీఏ కిరణ్ కుమార్ ఆకస్మికంగా మృతి చెందినారు. మృతుని ఆత్మకు శాంతి కలగాలని ఆత్మకూరు(ఎం) మండల ఉపాధి హామీ పథకం సిబ్బంది కార్యాలయం ముందు మృతుని చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించినారు.

## న్యాయదేవతకు 'కళ్ల గంతలు' తొలగింపు.చారిత్రాత్మక ఘట్టం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ఒక చేతిలో ఖడ్గం స్థానంలో రాజ్యాంగం ప్రతిమ ఏర్పాటుబ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో కొత్తగా రూపుదిద్దుకున్న న్యాయదేవతసుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో నూతన విగ్రహం ఏర్పాటుబ్రిటీష్ కాలం నాటి పేర్లు, గుర్తుల సవరణల నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోర్టులు, లీగల్ ఛాంబర్లు, సినిమాలలో కళ్లకు గంతలు కట్టి కనిపించే 'న్యాయ దేవత' విగ్రహం రూపు మారింది. కళ్ల గంతలను సుప్రీంకోర్ట్ తొలగించింది. అంతేకాదు న్యాయ దేవత ఒక చేతిలో ఉండే ఖడ్గం స్థానంలో రాజ్యాంగ ప్రతిని ఉంచింది. బ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో విగ్రహాన్ని రూపొందించారు. ఈ మేరకు కొత్త విగ్రహాన్ని సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో ఏర్పాటు చేశారు.భారతీయ న్యాయవ్యవస్థ చిహ్నానికి కొత్త రూపును తీసుకురావడమే లక్ష్యంగా ఈ కీలక మార్పులు జరిగాయి. తద్వారా 'చట్టం ఇకపై గుడ్డిది కాదు' అని సుప్రీంకోర్ట్ స్పష్టమైన సందేశం ఇచ్చినట్టు అయింది. ఈ మార్పులు తీసుకొచ్చేందుకు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ చొరవ చూపించారు. మార్పుల అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. కాగా మునుపటి న్యాయ దేవత విగ్రహం ఒక చేతిలో శిక్షకు చిహ్నంగా ఖడ్గం ఉండేది. దాని స్థానంలో అందరికీ సమానత్వాన్ని అందించే రాజ్యాంగాన్ని ఉంచారు. వలస వారసత్వాన్ని అధిగమించి ముందుకు వెళ్లాల్సిన తరుణం ఇదని సీజెఐ డీవై చంద్రచూడ్ భావించారని సుప్రీంకోర్ట్ వర్గాలు చెబుతున్నాయి."చట్టం గుడ్డిది కాదు. అందరినీ సమానంగా చూస్తుంది" అని ఆయన అన్నారని సమాచారం. అందుకే న్యాయ దేవత కొత్త రూపంలో ఈ సూత్రం ప్రతిబింబించేలా

# సమాజ విలువలు, సంస్కృతి, ధైర్యాన్ని ఇచ్చేందుకు గ్రంధాలయాలు పట్టుగొమ్మలు

### జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం

### రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**





సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి తో పాటు ధైర్య సాహసాలకు గ్రంధాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు .గురువారం వనపర్తి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను గ్రాడ్యుట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావరణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికిని ఇచ్చిన హామీలను నెరవర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తి గా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంథాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంథాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంథాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్ గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బోట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికి సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ లంకల గోవర్ధన్ సాగర్ చేత వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు.జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల విడుదల గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంధాలయాల అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంధాలయ కార్యదర్శి మనోజ్, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి అందరికి స్ఫూర్తి ప్రధాత

### ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



నియంతపాలన కు చరమగీతం, ఆత్మగౌరవంతో కూడిన ప్రజాపాలన ను పట్టం ఫ్లెక్సీలకు,టెంకాయలకు కొట్టుడు కే బి ఆర్ ఎస్ పరిమితం అభివృద్ధి పై చర్చకు సిద్ధం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రామాయణం మహాకావ్యం రాచించడం ద్వారా సమాజానికి మానవ సంబంధాల విలువలను పరిచయం చేసిన మహర్షి వాల్మీకి స్ఫూర్తి ప్రాధాత అనీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వాల్మీకి జయంతి పురస్కరించుకొని మొదటగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, వనపర్తి జిల్లా ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారుఅనంతరం వివేకానంద చౌరస్తా లో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనుషులు సత్ప్రవర్తన, సన్మార్గంలో అలవర్చుకోవడం మహర్షులవుతారనడానికి మహర్షి వాల్మీకి జీవితం తర్కాణం అన్నారుఆత్మగౌరవంకు విలువనివ్వని గత బి ఆర్ ఎస్ నియంతపాలన కు ప్రజలు చరమగీతం పాడారని గుర్తుచేసారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు కేవలంటెంకాయలు,కొట్టుడు,ఫ్లెక్సీలు కట్టడానికేపరిమితమయ్యాయని దుయ్యబట్టారు.వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఇచ్చిన,పది సంవత్సరాల కాలం లో విగ్రహంను ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారనీ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో 80 శాతం పూర్తి అయిన సాగునీటి ప్రాజెక్టులకు కన్నాలు పెట్టి,రైతులకు తానే నీరందించామని చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు. 2014 నుండి 2023 వరకు వనపర్తి నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి పనుల పై తాను రాజీవ్ గాంధీ చౌరస్తాలో చర్చకు సిద్ధమని తాము చేపట్టిన భూతద్దపు అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ వీసిరారు

## ములుగు జిల్లా కేంద్రం లో గట్టమ్మ దేవాలయం వద్ద ఘనంగా ఆదివాసీ కొమురం భీం 84వ వర్ధంతి .

### ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు అక్టోబర్ 17: ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో, ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసీల పోరాటాల యోధుడు కొమురం భీం 84 వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాలు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ అనే నినాదాలతో ఆదివాసులను ఏకం చేసి స్వయంపాలన కొరకు పోరాటం చేసిన యోధుడు గొండ్ జాతి ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. బ్రిటిష్ కాలంలో తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన యోధుడు కొమరం భీమ్ అని అన్నారు .భారతదేశంలో పది శాతం ఆదివాసి జనాభాకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా నిర్వహిస్తే అభివృద్ధిలో ఆదివాసులు ముందు ఉంటారని అన్నారు . కానీ ఐటీడీఏ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసుల హక్కులు నిర్వీర్యమై ఆదివాసుల బతుకులు ఎండిపోతున్నాయని అన్నారు. పేరుకు గిరిజనుల తప్ప మా యొక్క లబ్ధిలను గిరిజనేతరులు ఏజెన్సీ గ్రామాలలో పడి దోచుకుంటు న్నారని అన్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు మాపై దాడులు అని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు .గడిచిన 76 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఏ ఆదివాసి గిరిజన ప్రాంతాలకు సరైన అభివృద్ధి లేక విచ్చలవిడిగా అధికారులు పాలిస్తున్నారని అన్నారు ఐటిడిఏ ప్రాంతంలో ఉన్న ఆదివాసి ప్రజలు జీవన విధానాలు ఐటిడిఏ అధికారులు పట్టించుకోలేక పోతున్నారని అన్నారు. శాశ్వత పరిష్కారాలకు అధికారులు పరిష్కారం చేయలేక పోతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి జిల్లా నాయకులు అన్నవరం రవికాంత్ నరేష్ లక్కీ ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నాయకులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆరిగెల సమ్మయ్య, ఆకుల మొగిలి, ఆకుల రాజు, ఆకుల రఘు, చిర్రా ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 17

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎక్సైజ్ ఎస్ఐ రూట్ వాచ్ నిర్వహిస్తుండగా కొప్పుల గ్రామ శివారులో సూర్య నాయక్ తండాకు చెందిన బానోతు నరేష్,అజ్మీరా రాజు లు గుడుంబా తరలిస్తుండగా ఇద్దరినీ అరెస్ట్ చేసి పది లీటర్ల గుడుంబా రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై జ్యోతి తెలిపారు కానిస్టేబుల్స్ అఖిల్ ,విజయ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు

# డిండి మండలానికి నూతనంగా 49 మంది ఉపాధ్యాయుల నియామకం

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



ఇటీవలే విడుదలైన డీఎస్సీ ఫలితాలలో ఉపాధ్యాయులుగా నియమితులైన వారిని డిండి మండలానికి నూతనంగా 49 మంది ఉపాధ్యాయులను జిల్లా ఉన్నత అధికారులు నియామకం చేశారని డిండి మండల విద్యాధికారి గోప్య నాయక్ తెలిపారు.మండలానికి 30 మంది ఎస్జిటి టీచర్లను ,19 మంది వివిధ సబ్జెక్టులలో స్కూల్ అసిస్టెంట్లను నియమించారని, వారిలో 30 మంది ఎస్జీటీలు వివిధ పాఠశాలలలో విధులలో చేరాలని, అదేవిధంగా 18 మంది స్కూల్ అసిస్టెంట్లు వివిధ జడ్పీ పాఠశాలలో విధులలో చేరారని, జడ్పీ చెరుకుపల్లి హైస్కూల్ కు కేటాయించబడిన ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ విధులలో చేరలేదని.ఎంఈఓ తెలిపారు ఈ నియామకాలతో మండలంలోని అన్ని పాఠశాలలకు దాదాపుగా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకము జరిగినట్లు ఆయన తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలింపు... రెండు ట్రాక్టర్లు సీజ్

తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి




ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్.ఐ అయ్యల శ్వేత తెలిపారు. చిల్పూర్ మండలం నుంచి తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం మీదుగా గురువారం ఇసుకను తరలిస్తుండగా... అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న కానిస్టేబుల్‌లు గాలిబ్, శ్రీనివాస్, బాలాజీ, ప్రదీప్ ట్రాక్టర్లను ఆపి ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలు చూయించాలని అడిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో పట్టుకుని తరిగొప్పుల పోలీసస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ యజమానులు లింగంపల్లి గ్రామానికి చెందిన మోటే శ్రీనివాస్, మేకల రాజు మరియు ట్రాక్టర్ డ్రైవర్లు గుణేల విష్ణువర్ధన్, మాలోత్ సందీప్ వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్వేత హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని పేరొన్నారు. ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తెచ్చేవారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ఉసిరికపల్లి వద్ద బుధవారం జరిగిన రోడ్ ఆక్సిడెంట్ లో రత్నపూర్, ఉసిరికపల్లికి చెందిన గిరిజన సోదరులు మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు అన్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వెంటనే మృతుల కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చడం జరిగింది.వారి కుటుంబాలకు అని విధాలా ఆదుకుంటానని మనో దర్యం తెలుపుతూ తక్షణ సహాయం క్రింద తన స్వంత నిధులనుండి 25,000 వేల రూపాయలు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చెర్మన్ చంద్రగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ పాల్గొన్నారు.

## పురాతన ఆలయాలను ఉపయోగం లోనికి తీసుకొని రావాలి,జాకారం లోని శివాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 17: పురాతన శివాలయాన్ని ఉపయోగం లోనికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం ములుగు మండలం, జాకారం లోని శివాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయం చుట్టు ప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయితి శాఖ అధికారుల ను ఆదేశించారు. ఆలయం స్థల హద్దులను గుర్తించి పూర్తి వివరాలను సమర్పించాలని రెవిన్యూ అధికారులను సూచించారు. గుడిని అభివృద్ధి చేయుటకు పురవస్తు శాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేసు రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సూర్యాపేట కుడ కుడ రోడ్డు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం కుటుంబ సభ్యులకు రెండు లక్షల నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్న అసోసియేషన్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు రేసు రాములు గౌడ్ కుటుంబానికి సూర్యాపేట కుడ కుడ రోడ్డు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల 4 వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట కుడ కుడ రోడ్డు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు మహంకాళి ప్రణీత్ మాట్లాడుతూ రేసు రాములు గౌడ్ అకాల మరణం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కు తీరని లోటు అన్నారు. రాములు గౌడ్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అభివృద్ధికి సహకారం అందించటమే కాకుండా అందరితో స్నేహపూర్వకంగా ఉండేవాడని తెలిపారు. వారి కుటుంభ సభ్యులతో పాటు అసోసియేషన్ లో ఎవరికి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు రాములు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు చిత్తలూరి సతీష్, గోరుగంటి రవీందర్రావు, పులుసు యాదగిరి, పంతంగి దశరథ, పంతంగి శ్రీనివాస్, బండారు మల్లేష్ ,అంబటి నిరంజన్ ఊరశోభన్, కేతం మహేందర్, బొడ్ల రమేష్, కాశి మల్ల అనుదీప్ బండపల్లి శీను, కనకటి మహేష్ చిలివెల్లి సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారినైనా క్షమించేది లేదు

### ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :




మందకృష్ణ మాదిగపై రాజేష్ మహాసేన చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని దండోరా సీనియర్ నాయకులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మాలల మీటింగ్ లో దక్షిణ భారతదేశ మరో అంబేద్కరుడు భావితరాల మాదిగ జాతి బిడ్డలకు దైవంతో సమానం అయిన మందకృష్ణ మాదిగ పై అనుచిత వాక్యాలు చేసిన రాజేష్ మహాసేన మందకృష్ణ కి 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, మందకృష్ణ జీవితమంతా పోరాటమేనని అలాంటి మహా గొప్ప నాయకుడిపై విమర్శలు చెయ్యడం సరైన పద్ధతి కాదని అన్నారు, రాజేష్ మహాసేన క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో తిరగనివ్వమని హెచ్చరించారు, ప్రభుత్వ హాస్టల్లో మాలలు ఒక్కరే చదువుకోలేదని మాదిగలు కూడా చదువుకున్నారని మహాసేన రాజేష్ మర్చిపోయారన్నారు, తెలుగు రాష్ట్రాలలో దళితులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని తెలుగు ప్రభుత్వాలపై అనేక పోరాటాలు నిర్వహించిన మందకృష్ణ మాదిగను విమర్శించిన రాజేష్ మహాసేనకి తెలుగు రాష్ట్రాల మాదిగ ప్రజలు ఎక్కడ దొరుకుతే అక్కడ తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# సిఐ సల్మాన్ ను సన్మానించిన కొరటికల్ మాజీ సర్పంచులు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండలం కేంద్రానికి నూతనంగా వచ్చిన సిఐ సల్మణ్ రాజు గారిని కలిసి సన్మానించిన మాజీ సర్పంచ్ లు కోల సత్తయ్య గౌడ్,కొడిమాల. యాదగిరి గౌడ్,కోరటికల్ పాల సంఘం మాజీ చైర్మన్ చామకూర .వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు కలెక్టర్ కార్యాలయంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 17: కలెక్టర్ కార్యాలయంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, ఆయన చిత్ర ఫటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్లు మహేశ్ బాబు, శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిల్లా చిన్న బిక్షానికి నివాళు లర్పించిన సిపిఎం నాయకులు



### ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలోని తూరుబాక గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బిల్లా ముత్యాలరావు తండ్రి బిల్లా చిన్న బిక్షం భౌతిక కాయానికి మండల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, డి సి సి బి మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనారోగ్య కారణముతో బుధవారం సాయంత్రం మరణించిన బిల్లా చిన్న బిక్షం భౌతిక కాయానికి సిపిఎం పార్టీ జెండా కప్పి ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. సిపిఎం పార్టీ చేసిన అనేక ఉద్యమ పోరాటాలలో ముందుండి పనిచేసిన సీనియర్ కార్యకర్త బిల్లా చిన్న బిక్షం అని ఈ సందర్భంగా బిక్షం చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో సిపిఎం పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోల్లి సూర్యచంద్రరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు బోల్లి సత్యనారాయణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ కుమరికుంట్ల సాంబశివరావు, సాయిబాబు,వార్డు మెంబర్లు ప్రమీల, అజ్మీర రాము, నాగిరెడ్డి, సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# క్రెష్ సెంటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి:: సీఐటీయూ.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు అక్టోబర్ 17 : ములుగు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అంగన్వాడి సెంటర్లలో కొత్తగా క్రష్ సెంటర్లో ఏర్పాటును వెంటనే విరమించుకోవాలని, ప్రమోషన్ పొందిన టీచర్లకు టీచర్ వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియూ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం కె సరోజన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడుతూ, ఇప్పటికే అంగన్వాడి సెంటర్ల ద్వారా మూడు సంవత్సరాల లోపు పిల్లలకు టి హెచ్ ఆర్ ఇస్తున్నారని మళ్లీ కొత్తగా క్రష్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా బాలల సంరక్షణ పేరుతో సెంటర్లను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాల పైన పిల్లల్ని స్కూల్ కి పంపిస్తామని, మూడు సంవత్సరాల లోపు పిల్లల్ని క్రెష్ సెంటర్లకు పంపిస్తే ఇక అంగన్వాడీలు ఎవరికి సేవ చేయాలని అన్నారు. క్రష్ సెంటర్లో ఏర్పాటుపై ప్రభుత్వం వెంటనే క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో 40 సెంటర్లు సెలెక్ట్ చేసి హడావుడిగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఏర్పడినంక మంత్రి సీతక్క స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే మొదటి సంతకం అంగన్వాడి టీచర్ల ప్రమోషన్ ఫైల్ పై పెట్టిందని కానీ ప్రమోషన్ పొందిన వారికి టీచర్ జీతం ఇవ్వకుండా ఆరు నెలలుగా హెల్పర్ జీతం ఇస్తున్నారని అన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి మంత్రి దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ బడ్జెట్ లేని కారణంగా ఇవ్వలేకపోతు న్నామని సాకులు చెబుతు న్నారని అన్నారు. క్రష్ సెంటర్లను ఉపసంహరించు కోవాలని, మినీ నుండి మెయిన్ టీచర్స్ గా ప్రమోషన్ పొందిన వారికి టీచర్ వేతన ఇవ్వాలని లేనిచో ఆందోళన పోరాటాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, ప్రేమ కుమారి, జమునారాణి, రమాదేవి, ధనలక్ష్మి, సూరమ్మ, సరిత, వెంకటరమణ, పుష్ప, వనమాల,రుక్మిణి, రత్నకుమారి, భిక్షావతి, వెంకటేశ్వరి, రజిత, సరస్వతి, తదితరులు 100 మంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటర్ లిస్ట్ చేసుకోండి.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 17 :

త్వరలోనే జరగబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ఓటర్ తుది జాబితాను అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. ఎన్నికల సంఘం టీఎస్ఈసీ. గవర్నమెంట్ ఇన్ వెబ్ సెట్ లో అందుబాటులో ఉంచింది. ఫైనల్ రోల్స్ ఐచ్చికంలో జిల్లా, మండలం, గ్రామం వివరాలు నమో చేసిన తర్వాత పంచాయతీకి సంబంధించిన ఓటర్ జాబితా కనిపిస్తుంది. వార్డుల వారిగా అందులో పేరు చూసుకోవచ్చు.

## ఆత్మకూర్ మండల గౌడ్ అన్నలకు కాటమయ్య రక్షణ కవచ కిట్లను అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు (ఎం)

ఆలేరు ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మొదటి విడుతలో మంజూరు అయిన కాటమయ్య రక్షణ కవచ కిట్లను ప్రభుత్వ విప్ %ఄ% ఆలేరు శాసన సభ్యులు బీర్ల. ఐలయ్య మరియు ఎక్సైజ్ శాఖ అధికారుల చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన గౌడ సోదరులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్ రంగ స్వామీ గౌడ్,పొతగాని మల్లయ్య గౌడ్,రాగీరు లింగయ్య గౌడ్,నాతి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



ప్రజా గొంతులో ప్రతినిధి// కాల్వశ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి కొక్కిస రవీందర్ గౌడ్ ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది. గురువారం పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతునికి గల కారణాలు అడిగి తెలుసుకుని తమ వెంటనే ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్, మాజీ ఎంపిటిసి కదురు మానస -సతీష్,వొడ్నాల శ్రీనివాస్, నిదానపురం దేవయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండల ఆదివాసీ సంఘాల ఐక్య కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో ఆదివాసి ముద్దుబిడ్డ, ఆదివాసీల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన కొమరం భీమ్ 84వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములకపాడు సెంటర్లో నూతనంగా నిర్మించబోయే కొమరం భీం విగ్రహ ప్రాంగణం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొమరం దామోదరం మాట్లాడుతూఆదివాసీల మనుగడ కోసం,స్వతంత్రత పతిప్రత్తికోసం, నైజాము ప్రభుత్వం పై తిరుగుబాటు బావుటా ఎగురవేసి, 12గ్రామాల్లో రాజ్యం ఏర్పాటు చేసిన వీరుడు కొమురం భీమ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోయం కామరాజు,సహాయ కార్యదర్శి కణితి రాముడు,తునికి కామేష్, నూప సీతయ్య, సోయం కృష్ణా బాబు,కల్లూరి శేఖర్, మర్రం వెంకటేష్. కంగాల నాగేశ్వరావు.

# హత్య కేసు ను చేదించిన కోరుట్ల పోలీసు అధికారులు

### అదుపులో ఐదుగురు నిందితులు.. పరారీలో ఒక నిందితుడు

### వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు



ప్రజా గొంతుక డెస్క్ కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్ లో ఆదివారం రాత్రి జరిగిన హత్య కేసు లోని నిందితులను అరెస్టు చేసిన కోరుట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బోయిని సాగర్, పంబాల మధు, నరేష్ మధ్య గొడవ జరగగా మృతుడు బోయిని సాగర్ పంబాల నాగరాజు ఇంటి వద్దకు వెళ్లి నానా రచ్చ చేసి ఎప్పటికైనా మధు నరేష్ లను హతమరుస్తానని బెదిరించడంతో వీళ్ళ మధ్య సయోధ్య కుదుర్చుడానికి వచ్చిన గుద్దేటి వెంకటేష్, గుద్దేటి విజయ్, రాకేష్ లు నాగరాజ్ ఇంటికి వెళ్లి అక్కడ నాగరాజు తో గొడవ పడుతున్న మృతుడు సాగర్ ను వారి ఇంటి నుండి బయట గుంజుకొని వచ్చి నాలుగు రోడ్ల కూడలి వద్ద సాగర్ ను నెట్టివేయగా కింద పడిపోయిన సాగర్ ను గుద్దేటి వెంకటేష్ తన వద్ద గల కత్తితో గొంతు కోసి చంపినాడు. అనంతరం సంఘటనస్థలం నుండి పారిపోగా నిందితుల కోసం కోరుట్ల సి.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ శ్రీకాంత్ వారి సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు.పక్క సమాచారంతో ఈరోజు ఉదయం కోరుట్ల పట్టణ చివర్లోని వెంకటేష్ యొక్క నాగులమ్మ బ్రిక్స్ ఫ్యాక్టరీ నందు నిందితులు ఉన్నారని తెలియడంతో కోరుట్ల సీఐ సురేష్ బాబు ఎస్సై శ్రీకాంత్ వారి సిబ్బందితో అక్కడికి వెళ్లి నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మృతుడిని చంపడానికి ఉపయోగించిన ఒక కత్తి,రెండు బైకులు, నాలుగు సెల్ఫోన్లను పోలీసులు వారి వద్ద నుండి స్వాధీనపరుచుకున్నారు. మరో నిందితుడు పంబాల నాగరాజు పరారీలో ఉన్నాడని అతడిని త్వరలో పట్టుకుంటామని అన్నారు.అలాగే ఈ కేసును తొందరగా చేదించిన అధికారులను మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు అభినందించాడు.

# పదేళ్లలో రోడ్లు వేయలేకపోయిన బిఆర్ఎస్ పార్టీ ...

### బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు ఖండిస్తున్నా

### చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంపదేళ్ల బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటే బీటీ రోడ్లు వేయలేకపోయారు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే కొమ్మూరి ప్రతాపరెడ్డి సారధ్యంలో బంద నాగారం టు కట్కూర్ రోడ్డును మంజూరు చేయించుకోవడం జరిగిందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు మా ఎమ్మెల్యే రోడ్డు మంజూరు చేయించిండు అని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మట్టి రోడ్ల తో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క దగ్గరికి వెళ్లి నిధులు మంజూరు చేయించారని, నిధులు మంజూరు కాగానే ఇది మా ఎమ్మెల్యే చేసిండు అని ప్రజలలో టిఆర్ఎస్ నాయకులు అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. బీటీ రోడ్ల మంజూరు పై బహిరంగ చర్చకు సిద్ధమా అని టిఆర్ఎస్ నాయకులకు సవాళ్లు విసిరారు. రానున్న రోజుల్లో జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కట్కూరు గ్రామంలో గత మాజీ సర్పంచ్ గాని మాజీ ఎంపీపీలు గాని అభివృద్ధి పనులు చేయలేకపోయారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మార్పు మొదలైందని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ప్రజలు కూడా ఖండించాలని పిలుపునిచ్చారు.